జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 5-10-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 474 పేజీలు: 4 వెల : రూ.7

# రామ బాణం

*** వేడుకగా.. రావణ దహనం * జై శ్రీరామ్ నినాదంతో మారుమోగిన ఆర్ట్స్ కళాశాల మైదానం * తరలివచ్చిన నగరవసులు * మిరుమిట్లు గొలిపిన బాణ సంచా పేలుళ్లు**





**శ్రీకాకుళం, అక్టోంబరు4 (వార్త):** దసరా ఉత్సవాలను వేడుకలను పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం రాత్రి రావణ దహనం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మందుగుండు సామగ్రి దట్టించిన రావణుడి బొమ్మకు.. కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు బాణం వదిలి దహనం చేశారు. బాణసంచా పేలుళ్లతో రావణ దహనం కార్యక్రమం విజయవంతమైంది. ఈ సందర్భంగా జై శ్రీరామ్ నినాదం మార్మోగింది. మైదానం నగరవాసులతో కిక్కిరిసిపోయింది. వివిధ రకాల బాణసంచా వెలుగులతో మైదానం మిరుమిట్లుగొలిపింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ, జేసీ, తదితర శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొట్టాబ్యారేజీని.. ఆధునీకరిస్తాం



*** యుద్ధపాతిపదికన గండి పూడ్చివేయండి * అవసరమైన చోట్ల కరకట్టల నిర్మిస్తాం * వరద వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం * కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు * తుంగతంపర వరదగట్టు కోతకు గురైన ప్రాంతం పరిశీలన**

**హిరమండలం/ ఎల్ఎన్‌పేట అక్టోబరు4 (వార్త):** గొట్టాబ్యారేజీని ఆధునీకరిస్తామని, ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో తక్షణమే పూడ్చివేయిస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని, వంశధార వరద నీటి ప్రవాహం వల్ల నష్టపోయిన రైతులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. శనివారం పాత తుంగతంపర గ్రామం సమీపంలో వరదగట్టు కోతకు గురైన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణతో కలిసి ఆయన పరిశీలించారు. పంట నష్టంపై స్పష్టమైన నివేదికలను తయారు చేయాలని, మిగిలిన పంటలను రైతులు కాపాడుకునేందుకు వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో చేపట్టాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వంశధార నదికి వరదలు సంభవిస్తాయని అనే సమాచారంతో ముందుస్తుగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అధికారులు పక్కా ప్రణాలికలతో రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ముందస్తు చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. మరో రెండు రోజుల్లో నివేదిక వస్తుందని, ఎంత మేర నష్టం జరిగిందో, నష్టం వాటిల్లిన నివేదికలను ప్రభుత్వానికి పంపి రైతులకు ఆదుకుంటామని తెలిపారు. వరదలు సంభవించిన ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి వ్యాధులు సంభవించకుండా ఉండేందుకు గాను సంబంధిత గ్రామాల్లో వైద్యశిబిరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వంశధార, నాగావళి నది పరివాహక ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తూరు, హిరమండలం మండలాల పరిధిలో వంశధార పరివాహక ప్రాంతాల్లో తొలుతగా కరకట్ట నిర్మాణాలకు చర్యలు చేపట్టి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. గొట్టాబ్యారేజి నిర్మాణం చేపట్టి చాలా సంవత్సరాలు అయ్యిందని, దానికి దిగువన మరమ్మతులకు గురైన అప్రాన్, ఇతర పనులను పరిశీలించి వాటి నిర్మాణాలకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. జిల్లా రైతాంగమంతా వంశధార, నాగావళి నదులపైనే ఆధారపడుతున్నారని, గొట్టాబ్యారేజి ఆధునీకరణకు చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. గొట్టాబ్యారేజికు అనుసంధానంగా ఉన్న కుడి,ఎడమ ప్రధాన కాలువల ద్వారా సుమారు 2లక్షల40 వేల ఎకరాలకు సాగునీరు అందజేస్తుందన్నారు. అనంతరం కల్లట, జిల్లేడుపేట గ్రామాల పరిసరాల ప్రాంతాల్లో ముంపునకు గురైన పంటలను పరిశీలించి రైతుల వద్ద నుంచి వివరాలను సేకరించారు. కార్యక్రమంలో జేసీ ఫర్మాద్ అహ్మద్‌ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృధ్వీరాజ్, టెక్కలి ఆర్డీఓ ఎం.కృష్ణమూర్తి, సంబంధిత అధికారులతో పాటు టీడీపీ నాయకులు డాక్టర్ మామిడి సాయిగణేష్, అరవల రవీంద్రబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఖాకీ ఇచ్చిన ధైర్యం ఎక్కువ



**శ్రీకాకుళం:** ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శనివారం ప్రారంభించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లతో కలసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత శ్రీకాకుళం నగరంలోని బలగ జంక్షన్ నుండి నగరంలోని పలు కూడళ్ల మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు ఆటో ర్యాలీలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ యూనిఫామ్ వేసి, రామ్మోహన్ నాయుడు స్వయంగా ఆటో నడపటంతో ఆటో డ్రైవర్ సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి పాల్గొని మాట్లాడారు. దసరా దీపావళి పండగల మధ్య ఆటో డ్రైవర్లకు కూటమి సర్కారు మరో పండుగ తీసుకువచ్చిందని తెలిపారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న సమయంలో.. ఎన్నికల ముందు ప్రజల్లోకి వెళ్లే ముందు స్త్రీ శక్తి పథకం హామీ ఇచ్చామని.. ఆనాడే ఆటో సోదరుల కష్టాలు గుర్తించి ఈ కార్యక్రమం ఆలోచన చేశామని స్పష్టం చేశారు. జిల్లాలో 13887 మంది ఆటో డ్రైవర్లకు 20.83 లక్షల రూపాయలను అందించడం జరిగిందని తెలిపారు. ఆటో డ్రైవర్ల ప్రయాణంలో ప్రతీ అడుగులో సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఖద్దరు కన్నా.. ఖాకీ యూనిఫాం వేసుకుంటేనే ఎక్కువ ధైర్యం వస్తోందని స్పష్టం చేశారు. విమానయాన శాఖ మంత్రిగా విమాన కాక్ పిట్ వెళ్ళేటప్పుడు ఇచ్చే ఆనందం కన్నా.. ఆటో క్యాబిన్ లో ప్రయాణిస్తూ ఉంటే ఎక్కువ సుఖంగా ఉందని రామ్మోహన్ నాయుడు తెలుపడంతో సభా ప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. శ్రీకాకుళం నగరంలో ఆటో డ్రైవర్లకు తోడ్పాటు అందించే విధంగా సరైన పార్కింగ్ సదుపాయంతో, సేద తీరేందుకు అన్ని వసతులతో ఒక భవనాన్ని అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎలక్టిక్ వాహనాల యుగం నడుస్తోందని.. ఆటో డ్రైవర్లు కూడా అటువైపుగా దృష్టి సారించాలని కోరారు. శ్రీకాకుళం లో తాము నిర్మించబోయే ఆటో డ్రైవర్ల భవనంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్ ను అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. జీఎస్టీ 2.0 విప్లవంతో పెద్ద ఎత్తున వాహన కొనుగోలు జరిగాయని, జిల్లాలోనే రెండు వేల వాహనాలు ఈ పదిరోజుల్లో కొనుగోలు చేయడం.. ఎన్డీఏ సర్కారు విజయం అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, ఉప రవాణా కమిషనర్ ఎ. విజయ సారధి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ పి.వి. గంగాధర్, వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవలి రవీంద్ర, విద్యా సంక్షేమ సభ్యులు పిఎంజె బాబు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు మరింత మేలు

**శ్రీకాకుళం, అక్టోబరు 4(వార్త):** జీఎస్టీ తగ్గింపుతో వినియోగదారులకు మరింత మేలు చేకూరుతుందని ఏపి వేతన సలహా మండలి డైరెక్టర్ విభూతి సూరిబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీ ను కేవలం రెండు స్లాబులకే పరిమితం చేశారన్నారు. కేవలం 5, 18 పెర్సెంట్ జిఎస్టి లు మాత్రమే ఇప్పుడు ఉన్నాయని, తద్వారా అనేక నిత్యవసర వస్తువులకు జీరో పర్సెంట్ జిఎస్టి కల్పించారని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, వ్యాపారస్తులు తగ్గింపు జిఎస్టి వివరాలను విధిగా వాణిజ్య కేంద్రాల ముందు ప్రదర్శన చేసి వినియోగదారులకు తెలియజేయాలని కోరారు.

తగ్గింపు జిఎస్టి ద్వారా మరింత ఆదాయం పెరిగి సామాన్యులు మరింతగా అభివృద్ధి చెందుటకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.



# కార్గో ఎయిర్‌పోర్ట్‌కు భూమివ్వం

- -బాధిత గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం
- -అభివృద్ధి పేరిట సమావేశాన్ని బహిష్కరిస్తున్నాం
- -కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ



**మందస, అక్టోబరు 4(వార్త):** కార్గో ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి కాశీబుగ్గ రైల్వే గ్రౌండ్‌లో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లుగా కలెక్టర్ ఆదేశాల మేరకు రాంపురం సచివాలయం ద్వారా దండోరాతో రైతులకు హాజరవ్వమని ఇచ్చిన సమాచారంపై కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మందస మండలంలోని రాంపురం సచివాలయం సిబ్బందికి కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు, రైతులు మెమోరాండం అందజేశారు. సమావేశానికి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తదితర అధికారులు హాజరవుతున్నారని ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి జరుగుతున్న సమావేశానికి రైతుల హాజరుకావాలని తెలియపరిచారు కానీ మేమంతా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్గో ఎయిర్ పోర్ట్ కి ఒక సెంటు భూమి కూడా ఇవ్వమని అనేక సార్లు ప్రత్యక్షంగా తెలియపరచామని, దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా బాధిత రైతు గ్రామాల్లో ఇలాంటి సమావేశం ఏర్పాటు చెయ్యకుండా, సుమారు 30కిలోమీటర్లు దూరంలో ఉన్న పలాస రైల్వే ఇన్స్టిట్యూట్ లో ఏర్పాటు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సమావేశాలు మునుపెన్నడూ ఎక్కడా ఎప్పుడు జరగలేదని, ఏదైనా ఒక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టేటప్పుడు దాని వల్ల వచ్చే నష్టాలు, కష్టాలు, లాభాల గురించి ప్రభావిత గ్రామాలలో సమావేశాలు నిర్వహించి, స్థానిక ప్రజల అభిప్రాయ సేకరణ తీసుకోవాలన్నారు. కనీసం 2013 చట్టం ఏం చెప్తుందో అధికారులకు, ప్రజాప్రతినిధులకు తెలియదా అని ప్రశ్నించారు. ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పేరుతో పచ్చని ఉద్దానం గ్రామాలను, పంటలను విధ్వంసం చేయవద్దని, పచ్చని పల్లెలను నాశనం చేయొద్దని పంట భూములను కాపాడాలని.. 11నెలలుగా శాంతియుతంగా, ప్రజాస్వామ్యతంగా నిరసన వ్యక్తపరుస్తున్నామన్నారు. కనీసం మా పోరాట కమిటీని కూడా గుర్తించకుండా ఏకపక్షంగా ముందుకు సాగడం తగదని గుర్తు చేస్తున్నామన్నారు. పలాస రైల్వే ఇన్స్టిట్యూట్లో పెట్టే సమావేశానికి అర్థం లేదని, ఎయిర్పోర్ట్ పై మా అభిప్రాయాలు తెలుసుకోవాలంటే నాలుగు పంచాయతీ పరిధిలో సుమారు 20గ్రామాల రైతాంగం ఈ పరిధిలో ఉన్నారన్నారు. ముఖ్యంగా రాంపురం, గంగువాడ, బిడిమి పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ చేపడితే, మెజార్టీ రైతుల అభిప్రాయాలు మీకు తెలుస్తాయన్నారు. అలా కాకుండా సమాజాన్ని పక్కదారి పట్టించే తప్పుడు సందేశం ఇవ్వడానికి అక్కడ సమావేశం నిర్వహిస్తున్నట్లుగా మేము భావిస్తున్నామన్నారు. బాధిత గ్రామాల్లో నిర్వహించలేని ఈ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామన్నారు. మరోసారి ఈ లేఖ ద్వారా కార్గో ఎయిర్పోర్ట్ కు ఒక్క సెంటు భూము కూడా మేము ఇవ్వమని తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాంపురం సర్పంచ్ పొట్టి ధర్మారావు, చీపురుపల్లి సర్పంచ్ జోగి అప్పారావు, ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, డా.వై.యస్.ఆర్.ఉద్యాన యూనివర్సిటీ మాజీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్, చిత్త గున్నయ్య, గంట దుర్యోధన, పుక్కల్ల నారాయణ, చిత్త వెంకటరావు, చిత్త రామారావు, దాసరి మోహన్, చిత్త ధనరాజు, గుంటు లోకనాథం, నల్ల పరుశరాం, బడే సాంబమూర్తి, కొండ ఢిల్లీ, రత్నాల చలపతి, కొమర లోకనాథం, సిద్ధబత్తుల ఢిల్లీ రావు, పొట్టి ఎర్రయ్య, దున్న రామారావు, మర్ల సంతోష్, తామాడ హేమారాజు, లైసెట్టి సంతోష్, దున్న హరికృష్ణ, దున్న సురేష్, జుత్తు చిట్టిమ్మ, మర్ల దమయంతి, దున్న దుర్గమ్మ, తామడ నూకలమ్మ, పాండవ శంకర్, కొమర నాణెమ్మ, నల్ల కృష్ణవేణి, కొమర పద్మవతి, కుందు కాంతమ్మ, పొట్టి యోగేశ్వరరావు, దున్న భాస్కరరావు, లండ రామస్వామి పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం




**పలాస, అక్టోబరు 4(వార్త):**ఎన్నికల హామీలను కూటం ప్రభుత్వం నెరవేరుస్తుదాని పలాస ఎమ్మెల్యే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని పలాస లో ప్రారంభించారు. కాశీబుగ్గ బస్టాండ్ నుండి శాసనం వరకు ఆటో సోదరులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ%శీ% ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఆటో డ్రైవర్ల సేవలో భాగంలో పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ సమాజంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అభినందనీయమని, డ్రైవర్ల కుటుంబాల భద్రత, ఆర్థిక స్థిరత్వం కోసం ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, ఆటో యూనియన్ నాయకులు, పెద్ద సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై పోలాకి ఎంపీపీ ఆగ్రహం

**పోలాకి, అక్టోబరు 4(వార్త):** పోలాకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీడీవో, తహసీల్దార్, వైస్ ఎంపీపీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.సమావేశంలో మాట్లాడుతూ ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు యూరియా కొరతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎరువుల కోసం క్యూలైన్లలో నిలబడి ఇబ్బందులు పడుతున్న పరిస్థితి దారుణమని, ఇంతకు ముందు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితులు ఎదురుకాలేదని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరచి రైతులకు అవసరమైన యూరియా ఎరువులు సమయానికి అందించాల్సిన అవసరం ఉందని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండల అధికారులు పాల్గొన్నారు.



# అందరినీ ఆదుకునేందుకే ముఖ్యమంత్రి సహాయనిధి



**పలాస, అక్టోబరు 4(వార్త):** ఆరోగ్యమే మహాభాగ్యం'. ఆరోగ్యవంతమైన వ్యక్తులతోనే ఆనందమయ సమాజం, వాటితోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే, ఉల్లాసంగా ఉత్సాహంగా జీవించగలంఅని, కష్టపడగలం, జీవితాన్ని సాఫల్యం చేసుకోగలంఅని చెప్పారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే, కుటుంబం మొత్తం కలత చెందుతుందని, మీ కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం నిజంగా బాధాకరంఅని, మీకు కష్టం ఎదురైనప్పుడు, మీ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'పెద్దకొడుకు'గా ఆదుకుంటానని మాట ఇచ్చారని చెప్పారు . ఆ మాట ఇప్పుడు నిలుపుకుంటున్నామని, ఆసుపత్రి ఖర్చుల కోసం, తనా వంతుగా మీకు 'ముఖ్యమంత్రి సహాయ 'నిధి' నుంచి రూ.153930/- మంజూరు చేశారని వెల్లడించారు. ఈ సహాయం, మిమ్మల్ని సత్వరంగా సంపూర్ణ ఆరోగ్యవంతుల్ని చేసి, మీ కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జీవించేలా ఉపయోగ పడుతుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాలు కొనసాగాలి

**శ్రీకాకుళం, అక్టోబరు 4(వార్త):** ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో కొనసాగాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎమ్. వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం పట్టణంలో గల ఎన్.జి.ఒ భవన్ లో సాహుకారి అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మునిసిపల్ పారిశుధ్య కార్మికుల సన్మానం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ భవిష్యత్ లో ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహన్ రావు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు లను సత్కారం వారి విలువలును కాపాడుతుందని కొనియాడారు. పారిశుధ్య కార్మికులను చీరలతో సత్కరించారు. కార్యక్రమానికి సభా అధ్యక్షులుగా పొలుమహంతి ఉమా మహేశ్వరరావు, సాహుకారి అన్నపూర్ణమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ సాహుకారి నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ నటుకుల మోహనరావు, శ్రీనివాస పట్నా యక్, పి.పద్మ, శ్రీదేవి, ఎన్. జి. ఒ నాయకులు హనుమంతు సాయిరాం, రిమ్స్ అడ్మినిస్ట్రేషన్ అధికారి పొలుమహంతి వెంకటసాయి మనోజ్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు టి.తిరుపతిరావు, ఎమ్.వి. మల్లేశ్వరరావు, జి.వి.నాగభూషణరావు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఔదార్యం



**మందస, అక్టోబరు 4(వార్త):** పూర్వ విద్యార్థులు ఔదార్యం చూపారు. 2003-2004 బ్యాచ్ విద్యార్థులు నడుమూరు ఉన్నత పాఠశాలను మరింత బలోపేతం చేసే దిశగా ఆలోచన చేశారు. విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటున్న ఐఎఫ్ పీ ప్యానెల్స్ కి నిరంతరం విద్యుత్ సౌకర్యం అందించేలా ఎక్సైడ్ ఇన్వెర్టర్, ఆఫీస్ సంబంధించిన విలువైన ఫైల్స్ కోసం ఒక ప్లైవుడ్ బీరువాను అందించారు. పూర్వ విద్యార్థులు చూపిన ఔదార్యంపై స్థానికులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మార్పు చక్రధరరావు, పాఠశాల ఉపాధ్యాయులు ఈశ్వరరావు, బాబురావు, పూర్వ విద్యార్థులు హేమారావు, యోగి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా ప్రధాన రహదారి



**జలుమూరు, అక్టోబరు 4(వార్త):** శ్రీముఖలింగం-అన్నపురం గ్రామం వద్ద రోడ్డు అధ్వానంగా తయారయింది. హిరమండలం - శ్రీముఖలింగం ప్రధాన రహదారి కావడంతో నిరంతరం వాహనాలు తిరుగుతుంటాయని పలువురు వాహనదారులు తెలిపారు. పెద్ద గోతులు కావడంతో వాహన ప్రమాదాల జరుగుతున్నాయని పలువురు వాహనదారులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

## శక్తి యాప్‌పై అవగాహన

**జలుమూరు, అక్టోబరు 4(వార్త):** కరవంజ ఏపీ మోడల్ స్కూల్లో శనివారం టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం ఇంచార్జ్ నారాయణరావు ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన సదస్సు నిర్వహించారు. విమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ, శక్తి యాప్ డౌన్లోడ్ వినియోగం, యాంటీ డ్రగ్స్, సైబర్ క్రైమ్, ఫోక్సో యాక్ట్, రోడ్ సేఫ్టీ, గుడ్, బ్యాడ్ టచ్ మొదలగు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరాం, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అథ్లెటిక్స్ పోటీలో ఈదుపురం విద్యార్థుల సత్తా

**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** ఆంధ్రప్రదేశ్ 38 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్స్ షిప్ పోటీల్లో ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. గత నెల గుంటూరు నాగార్జున యూనివర్సిటీలో జరిగిన పోటీల్లో అండర్ 14 విభాగంలో బోర కార్తీక్ బంగారు పతకంసాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. బోర బేబి కాంస్య పతకం సాధించారు. ఈ నెల 9 నుంచి 14 వరకు ఒడిశా భువనేశ్వర్‌లో పోటీలు జరుగుతాయి. హెచ్ఎం తమ్మయ్య, విద్యా కమిటీ చైర్మన్ నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.





## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే శిరీష

**మందస, అక్టోబరు 4(వార్త):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన ప్రాంతాలను పలాస గౌతు శిరీష శనివారం పరిశీలించారు. మందస మండలంలో భారీ వర్షాల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. ఆయా ప్రాంతాలు, నల్లబొడ్డులూరు, బహడపల్లి గ్రామాలలో భారీ వర్షాల కారణంగా నష్టం చేకూరిన ప్రాంతాలను పరిశీలించారు. ప్రజల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. ఎంఎల్ఏ శిరీషాతో పాటు పలువురు పలాస, మందస మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా దేవి అమ్మవారికి సారె



**జి.సిగడాం, అక్టోబరు 4(వార్త):** పెంట గ్రామంలో శ్రీరామ యూత్ కమిటీ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ముగింపు సంబరాలు పిండి వంటలు సారె, చీర అమ్మవారికి సమర్పించుకున్నారు. గ్రామంలో పెద్ద సంఖ్యలో మహిళలు సారె తో అంగరంగ వైభవంగా తిరువీధి చేపట్టారు.

## తాటి చెట్టు మీద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**పోలాకి, అక్టోబరు 4(వార్త):** పోలాకి మండలం రాళ్లపాడు గ్రామంలో తాటి చెట్టు మీద పడడంతో తీవ్ర గాయాలైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బోర నీలం నరసన్నపేట నుండి స్వగ్రామానికి వెళ్తున్న క్రమంలో రాళ్లపాడు తోట వద్ద రోడ్డు పక్కన ఉన్న తాటిచెట్టు ద్విచక్ర వాహనంపై పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాకుళం ప్రైవేట్ హాస్పటల్ తరలించారు. ప్రస్తుతం ఆయన కోమాలో ఉన్నాడు. పరిస్థితి విషమంగా ఉంది.

## గూగుల్ కంప్యూటర్ సెంటర్ ప్రారంభం



**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** స్థానిక అర్ టి సి కాంప్లెక్స్ కి ఎదురుగా గూగుల్ కంప్యూటర్ సెంటర్ ను ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ ప్రారంభించారు. కొయిలా రామారావు ఆధ్వర్యంలో కంప్యూటర్ శిక్షణ అందిస్తున్నారు.ఈ కార్యక్రమంలో దాసరి రాజు, ఆసి లీలా రాణి, నందికి జానీ, దిలీప్,జయదేవ్,పత్రి తవిటయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీట మునిగిన 200 ఎకరాలు

**జలుమూరు, అక్టోబరు 4(వార్త):** జలుమూరు మండలంలోని గుగ్గిలి పంచాయతీ పరిధిలో 200 ఎకరాలు తంపర భూములు నీట మునిగి ఉన్నాయి. ఈ పంచాయతీ పరిధిలో గుగ్గిలి, తాళ్లవలస, గుండువలస గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు వంశధార నదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఈ తంపర భూములు నీట మునిగిపోయాయి. పంట మరి కొన్ని రోజులలో కోతకు వస్తున్న సమయం ఈ వరదలు రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఆటో డ్రైవర్ల సేవలో.. కూటమి ప్రభుత్వం

**-ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే అశోక్**

**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** ఆటో డ్రైవర్లు సేవలో కూటమి ప్రభుత్వం తరిస్తుందని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాలం అశోక్ అన్నారు. నియోజకవర్గంలో 1083 మంది ఆటో డ్రైవర్లు కు ఒక కోటి 63 లక్షల 5వేల రూపాయలు జమ చేసినట్లు చెప్పారు. లొద్దపుట్టి ధనరాజ తులసమ్మ ఆలయం నుండి జాతీయ రహదారి మీదుగా బెల్లు పడా రోడ్డు గుండా బస్ స్టాండ్ వరకు ఆటో డ్రైవర్ లు తోర్యాలీ నిర్వహించారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు లో భాగంగా ఉచిత బస్ పథకం ప్రవేశ పెట్టిందని, ఆటో సోదరులు నష్ట పోకుండా 15 వేలు రూపాయలు ఆర్థిక చేయూత అందించి ఆదుకున్న మంచి ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలోజనసేన దాసరి రాజు, పత్రి తవిటయ్య, నందిగామ కోటి, కాళ్ళ ధర్మారావు, ఆసి లీలా రాణి, దక్కత ఢిల్లీ రావు, పద్మనాభం, కామేష్,కొండ శంకర్ ,నందికి జానీ, జయదేవ్, దిలీప్,సీపాన వెంకట రమణ, సుభాష్ రౌలో తదితరులు పాల్గొన్నారు.




# తిరుగుబాటు జన సైనికులపై క్రమశిక్షణా చర్యలు



**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** జనసేన పార్టీ పై పరువు ప్రతిష్ఠ కు భంగం కలిగించే విధంగా తిరుగుబాటు చేస్తున్న జన సైనికులు పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని పార్టీ నియోజకవర్గ నాయకులు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి రాజు తెలిపారు.స్థానిక జనసేన పార్టీ నాయకులు రోకళ్ళ భాస్కర్ రావు , డొక్కరి సోమేష్ లు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ ని కలిసి సమస్యలపై ఒక నివేదిక ఇవ్వడం జరిగిందని.ఆ విషయాన్ని చీకటి కృష్ణ స్థానికంగా ఉన్న పత్రికలు కు సమాచారం ఇచ్చారని అన్నారు. సమస్యలు వివరించడంలో ఎటువంటి తప్పులేదని.ప్రతీ ఒక్కరికి సమస్యలు విన్నవించుకొనే హక్కు ఉందని సమస్య పరిస్కారం కొరకు కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చినప్పటికి కూడా జనసేన పార్టీ ప్రతిష్ట ను దిగజార్చే విధంగా ప్రయత్నం చేసి స్థానిక పత్రికల్లో వాస్తవాలను వక్రీకరించేలా మార్చి, సమస్యలని పరిష్కరించని యెడల జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తో రోడ్డు ఎక్కుతాం, జనసేన పార్టీ పై తిరుగుబాటు చేస్తాం అనే ధోరణి చూపినందుకు గాను రోకళ్ళ భాస్కర్, డొక్కరి సోమేష్, చీకటి కృష్ణ లను మొదటి తప్పుగా పార్టీ పరిగణలోకి తీసుకొని ఈ ముగ్గురు కూడా బహిరంగ క్షమాపణ కోరేలా ఆదేశాలు ఇమ్మని జిల్లా అధ్యక్షులు జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ కి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. రోకళ్ళ భాస్కర్ కి, డొక్కరి సోమేష్ కి, చీకటి కృష్ణ కి ఒక అవకాశం ఇచ్చి పత్రిక ముఖంగా ఈ విషయాన్ని వారికి తెలియజేసి, ఏదైతే పత్రిక లో వచ్చిన "మేము ఇచ్చిన నివేదిక పై మీరు సరైన సమగ్ర విచారణ చేయకపోతే జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలతో రోడ్డులు ఎక్కుతాం అన్న వ్యాఖ్యలు జనసేన పార్టీ ప్రతిష్ట ను దిగజార్చే విధంగా ఉన్నందున ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఆ ముగ్గురు బహిరంగ క్షమాపణ చెప్పాలని జిల్లా అధ్యక్షులు ఆదేశాలు అమలు చేయాలని లేని యెడల నియోజకవర్గం లో జనసేన పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ అంశం పై జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో ఏ ఎం సి డైరెక్టర్ లు దుంగు భాస్కర్ రెడ్డి, బడే దేవరాజు, పి ఏ సి ఎస్ డైరెక్టర్ లు బాసి భారతి రెడ్డి, రాజశేఖర్, పాపారావు, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబెర్ దుగాన దివాకర్, మున్సిపాలిటీ నాయకులు ప్రేమ్, శ్యామ్, రుక్మిందర్, కలియా గౌడ అజయ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే వైకాపాకు పునాది : కృష్ణచైతన్య

**సారవకోట, అక్టోబరు 4(వార్త):** సారవకోటలోని వీబీఆర్ కళ్యాణమండపంలో అలుదు- తోగిరి- కిన్నెరవాడ, కేలవలస-వెంకటాపురం, అంగూరు క్లస్టర్ పరిధిలో కార్యకర్తలతో కృష్ణచైతన్య కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య శనివారం పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పునాది అన్నారు. గ్రామ కమిటీలో అందరి కార్యకర్తలను భాగస్వాములను చేసి పార్టీ మరింత పటిష్టంగా ఉండడానికి మీరందరూ కూడా బలాపేతం చేయాలని కోరారు. 2029లో మళ్లీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని చూసేవరకు ప్రతి కార్యకర్త పార్టీ కోసం శ్రమించాలన్నారు. గత ఎన్నికలలో ఓటమితో వైకాపా కార్యకర్తలలో ఏర్పడిన నిరుత్సాహము పటా పంచలైందన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అంటూ గతంలో జరిగిన పొరపాట్లు జరగవని, కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఏ కార్యక్రమం చేసినా గ్రామీణ కార్యకర్తకు మొదటి సమాచారం అందించి వారి నిర్ణయం ప్రకారమే ముందుకు సాగుతామన్నారు. రాబోయే జగనన్న పాలనలో కార్యకర్తలకు పెద్దపీట వేస్తామని చైతన్య కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపారన్నారు. ఈ కార్యక్రమం జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు బగ్గ రామకృష్ణ, ఎంపీపీ ఆరంగి మురళీధర్, మండల అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, డిఎల్డీఏ చైర్మన్ నక్క తులసిదాస్, జిల్లా కార్యదర్శి యాళ్ళ శ్యామసుందర్, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు పల్లి కృష్ణారావు, నియోజకవర్గ టీచర్స్ సెల్ అధ్యక్షులు నిక్కు రాజశేఖర్, మండల యూత్ అధ్యక్షులు కొండాల బాబురావు, సర్పంచ్ బాడన కృష్ణారావు, సాగిపల్లి దండాసి, ఎంపిటిసి రెడ్డి పాపయ్య, కత్తిరి అప్పలనాయుడు, ధర్మాన రామకృష్ణ, కోరాడ అప్పయ్య, వెలమల సింహాచలం, మామిడి కాంతారావు, రావాడ భాస్కరరావు పాల్గొన్నారు.






## ముంపు ప్రాంతాల్లో వైసీపీ నేతల పర్యటన

**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** తులసిగాం పంచాయతీ ఇన్నేసు పేట లో ఇటీవలి కురిసిన వర్షలు కు ముంపుకు గురైన పంటపొలాలను ప్రాంతాలను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయమ్మ, ఎంపిపి బోర పుష్ప, వైస్ ఎంపిపి దువ్వ వివేకానంద రెడ్డి, సర్పంచ్ ప్రతినిధి ఇసురు తులసిరామ్,ఎంపీటీసీ వలసయ్య ధర్మపురం సర్పంచ్ ప్రతినిధి బాలరాజు గ్రామ పెద్దలు ఇసురు యాదవరెడ్డి పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



**సంతబొమ్మాళి, అక్టోబరు 4(వార్త):** ఆరికివలస గ్రామ కాలనీలోని విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా ఉండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ స్తంభం ఒరిగిపోవడంతో గ్రామస్థులు కర్రను అడ్డుగా పెట్టి స్థంబాన్ని నిలబెట్టారు. అయితే ఏ క్షణంలోనైనా విద్యుత్ స్తంభం కూలే ప్రమాదం ఉందని విద్యుత్ శాఖ సిబ్బందికి చెబుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్థులు వాపోతున్నారు. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# కార్పొరేట్ మతతత్వ శక్తులను ప్రతిఘటించండి




**పలాస, అక్టోబరు 4(వార్త):** ప్రజలందరికి ఖాతాలో 15 లక్షల రూపాయిలు నల్లధనం తెచ్చి జమ చేస్తానని, సంవత్సరానికి రెండు. కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని యువతకు ఆశలు రేపి, బేటి బచావో బేటి పడావో అని మహిళలను ఆకర్పించి, ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు అనే అధికారంలోకి వచ్చిన బిజేపి ప్రభుత్వం ఇచ్చిన నాగ్దానాలన్నీ బూటకం అని వామపక్ష సంఘ నేతలు మండిపడ్డారు. శనివారం బొడ్డపాడులో అమరవీరుల బంధుమిత్రుల స్మారక భవనంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగం రాజ్యమేలుతోంది. దీని ప్రజా వ్యతిరేక విధానాల వలనే ప్రజలకి ఉపాధి కరువవుతుంది. దేశంలో గత 70 సంలుగా ప్రజలు కష్టపడి చేనుటోడ్చి పైసా పైసా కూడబెట్టి సంపాదించిన ఆస్తులు, స్టీల్ ప్లాంట్లు, ఓడరేవులు, విమానాశ్రయాలు, విమానాలు, రైల్వేలు, హైవేలు, బొగ్గుగనులు కలా ఒకటేమిటి సర్వసంపదలు కోటీశ్వరులకు తేరగా కట్టబెడుతున్నారు. అదిదాలక మనలను తాకట్టు పెట్టి మోడీ ప్రభుత్వం 83 లక్షలకోట్ల రూపాయిల అప్పుచేసి పాలనసాగిస్తున్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వాటిలో వృద్ధులకు ఇచ్చిన పెన్సన్ తప్ప మిగతా సమస్యలన్నీ కీలకమైనవి ఏవి అమలు చేయలేదన్నారు. పార్టీ 9వ రాష్ట్ర మహాసభ కడపలో జరుగుతుందని, ఆ సభను విజయ వంతం చేయాలని వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ యంయల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యసిరావు.మద్దిల రామారావు, కె.దుష్యంత్, పి.కామేశ్వరావు. ముసలయ్య, ఈశ్వ రమ్మ, సుందరమ్మ, అప్పారావు, జగదీష్, రామారావు, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## జిఎస్‌టి తగ్గింపుతో ఆదా : ఎమ్మెల్యే శిరీష

**పలాస, అక్టోబరు 4(వార్త):** జిఎస్‌టి తగ్గింపుతో ప్రతి కుటుంబానికి రూ.15వేలు వరకూ ఆదా అవుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ లో భాగంగా గతంలో 12 శాతం జీఎస్టీ ఉన్న వ్యవసాయ యంత్రాలు వ్యవసాయ పనిముట్లు 7 శాతం జీఎస్టీ తగ్గి 5 శాతం జీఎస్టీ తో రైతులుకి అందుబాటులోకి వస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు పనిముట్లపై ఇప్పుడు కేవలం ఐదు శాతం జీఎస్టీ మాత్రమే వర్తిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. జిఎస్‌టి సంస్క రణలను గురించి వివరించారు. పేద, మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఎన్‌డిఎ ప్రభుత్వం జిఎస్‌టి తగ్గింపు ద్వారా ఇచ్చిందని అన్నారు. కిరాణా సామాగ్రి 13 శాతం, దుస్తులు, పాదరక్షలు 7 శాతం, రోజువారి నిత్యవసరాలు 13 శాతం, మందులు 7 నుండి 12 శాతం, ఆరోగ్యం, జీవిత బీమా 18 శాతం, స్టేషనరీ 7 శాతం వరకు పొదుపు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, అధికారులుతదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్రమంత్రి

**హిరమండలం, అక్టోబరు 4(వార్త):** వరద ప్రభావిత ప్రాంతాలను శనివారం కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు.నష్టపోయిన పంటలకు ప్రభుత్వమే పరిహారం అందిస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. హిరమండలం , తుంగతంపర, జిల్లేడు పేట గ్రామాల్లో ఆయన శ్రీకాకుళం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కలమట వెంకటరమణ మూర్తి ,జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ,టెక్కలి ఆర్డిఓ తదితర అధికారులతో కలిసి పర్యటించారు. నష్టపోయిన పంట పొలాలను, తుంగతంపర గ్రామం వద్ద వంశధార కరకట్టలను పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ మామిడి సాయి గణేష్, స్థానిక రైతులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ప్రమాద బాధితునికి ఆర్థిక సాయం



**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** స్వేచ్ఛా వతి ఎలక్ట్రికల్ యూనియన్ లో సభ్యుడుగా ఉన్న గిన్న కేశవరావు ప్రమాదవశాత్తు. విద్యుత్ ప్రమాదానికి గురి అయిన విషయం విదితమే. అతనికి సహాయ నిమిత్తం యూనియన్ సభ్యులందరూ సుమారుగా22 వేల రూపాయలు బాధిత కుటుంబానికి సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్. అధ్యక్షులు రంగాల శ్రీనివాస్ రెడ్డి సెక్రటరీ చిలకలపూడి కృష్ణారావు కోశాధికారి ధర్మ సాహూ ఇతర ముఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# హామీలిచ్చాం...అమలు చేశాం!




**నరసన్నపేట, అక్టోబరు 4(వార్త):** రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ సోదరులకు ప్రతి సంవత్సరం 15000 రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభిస్తున్న శుభ సందర్భంగా ఆటో డ్రైవర్లు ఎన్డీఏ ప్రభుత్వం కృతజ్ఞతలు తెలుపుతూ నిర్వహించిన ర్యాలీని జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తోంది అందులో భాగంగానే నేడు ఆటో డ్రైవర్లకు ఏటా 15 వేల రూపాయలు అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సత్యవరం జంక్షన్ నుండి %=ఒదీ% హౌస్ వరకు స్వయంగా ఆటో నడుపుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు..గత ప్రభుత్వం హయాంలో ఎలాంటి ఆర్థికంగా ఆదుకోకుండా గుంతల రహదారులను కూడా పూడ్చకుండా ఆటో వాహన దారులకు ఇబ్బందులకు గురిచేశారని నేడు ఆలాంటి పరిస్థితి లేకుండా వారిని ఆదుకోవడం కోసం నేడు ప్రతి ఏడాది 15 వేల రూపాయలు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, పిఎసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు,మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్లు ఎంపీటీసీ సభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర, జిల్లా ,మండల ,గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబంధిత అధికారులు ఆటో డ్రైవర్ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అపస్మారక స్థితిలో ఉపాధ్యాయుడు

**- తక్షణమే స్పందించిన పోర్టు సిబ్బంది, వైద్యాధికారిణి**

**సంతబొమ్మాళి, అక్టోబరు 4(వార్త):** మూలపేట పోర్టు రోడ్డులో విషాద ఘటన చోటుచేసుకుంది. మండలంలో మేఘవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన హిందీ ఉపాధ్యాయుడు దుర్యోధన జన్న విధులు నిర్వహించేందుకు టెక్కలి నుండి మేఘవరం మూలపేట రోడ్డు మీదుగా వెళుతున్నప్పుడు అకస్మాత్తుగా ద్విచక్ర వాహనం నుండి పడి అపస్మారక స్థితిలో ఉన్నాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న ఉపాధ్యాయుని అక్కడ విధులు నిర్వహిస్తున్న పోర్టు సిబ్బంది చూసి తక్షణమే స్పందించి తమ వాహనంలో హుటాహుటిన నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారు. వైద్యాధికారులు సమ్మెలో ఉండటం వలన ప్రత్యేక విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారిణి ఉదయశ్రీ తక్షణమే స్పందించి వైద్యం అందించారు. కొద్ది నిమిషాలకి అతనికి స్పృహ రావడంతో వివరాలు అడిగి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వెంటనే కుటుంబ సభ్యులు నౌపడ చేరుకొని మెరుగైన వైద్యం కోసం టెక్కలి జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్లారు.



# జిఎస్‌టిపై అవగాహన ఉండాలి




**ఇచ్ఛాపురం, అక్టోబరు 4(వార్త):** ఇచ్ఛాపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏపీడి ఎన్‌ఆర్‌ఈజీఎస్, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిఎస్టి అవగాహన సదస్సు నిర్వహించారు.

పట్టణానికి చెందిన వివిధ వర్తక సంఘ ప్రతినిధులు మరియు అధికారుల సమక్షంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ 2.0 లో భాగంగా కాశీబుగ్గ సర్కిల్ డి సి టి ఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో వినియోగదారుల కొనుగోలు శక్తి పెరగడానికి ఉద్దేశించి చేస్తున్న ప్రయత్నంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని, జి ఎస్ టి 2.0 వల్ల కలిగే ప్రజా ప్రయోజనాలను వివరిస్తూ దీన్ని గ్రామస్థాయి వరకు వెళ్లేలా అవగాహన కల్పించాలని కోరారు.

మందుల వర్తక సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రంగాల జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఔషధ నియంత్రణ పరిపాలనాధికారి ఎం చంద్రరావు ఆదేశాల మేరకు ప్రతినిధిగా హాజరై జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం నిర్ణయానికి ముందు,నిర్ణయం తర్వాత జరిగిన మార్పును సోదాహరణంగా వివరిస్తూ ఔషధ నియంత్రణ అధికారులు అమలు చేస్తున్న తీరును, జీఎస్టీ లో మందులపై సాధారణ ప్రజానీకానికి కలిగిన ప్రయోజనాలను మరియు ప్రాణదారిత మందులు 36 రకాలపై పూర్తిగా జిఎస్టి తొలగించిన విషయాన్ని వాటి వ్యత్యాసాన్ని తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ రమేష్, మందుల వర్తక సంఘ అధ్యక్షులు వజ్రపు శివాజీ, డోకి నరేంద్ర, పొట్ట కిషోర్, పత్తి రాజ్ కుమార్, సాయి కృష్ణ, పాక తులసీదాసు, జీఎస్టీ సిబ్బంది మరియు తదితర వర్తక సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546